10.1.1997 శుక్రవారం 12 పేజీలు సంపుటి:69 సంచిక:2 విడిప్రతి రూ.2.00లు Phone: 27354 Regd. No. HNL 18

# జమీన్‌రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

**డాక్టర్లకు, ఆఫీసులకు భవనం బాడుగకు**

నెల్లూరు పొగతోట నందు డాక్టర్లకు కన్సల్టింగ్ రూములు బాడుగకు లభించును. ఆఫీసులకు, బ్యాంకులకు అనువైన భవనం మొదటి అంతస్తులో (3000 చ.అ.) బాడుగకు ఇవ్వబడును. వివరములకు

డా. యం. వెంకటేశ్వర రావు

సమత నర్సింగ్ హోం, 16/1134, కస్తూరిదేవి నగర్, పొగతోట, నెల్లూరు 524 001, ఫోన్: 25299

# కోడెలను కాటేసిన బియ్యం నాగు!

కాకికోక న్యాయం; గ్రద్ధ కింకోక న్యాయం! కోళ్లకు చల్లిన గింజలేరు కోవడానికి వచ్చే కాకిని రాళ్లతో కొడ్తాం; కోడి పిల్లలనే ఎత్తుక పోయి తినేసే గ్రద్ధను ఎంత సొగసుగా ఎగురు తోందో అని మెచ్చుకొంటాం! కాకైతే చేతికి అందుతుంది – అందుకే అలుసు; గ్రద్ధ అందనంత దూరంలో ఎగురు తుంది. పైగా కోపం వస్తే పైకి దూకి ముక్కుతో పొడుస్తుంది – అందుకే అదంటే భయం. తూర్పు గోదావరి జిల్లా, నగరం ఎమ్మెల్యే పి. నారాయణ మూర్తి తుఫాన్ బియ్యం దాచిపెట్టి, అమ్ముకో బోతున్నాడనే అనుమానం కల్గగానే అతడి ఇంటిపై దాడిచేసి, సీలుచేసి, అతడ్ని అరెస్ట్ చేసి, పార్టీ నుంచి పీకిపారేసి నానా భ్రష్టు పట్టించింది తెలుగు ప్రభుత్వం! అదే ప్రభుత్వంలో పెద్ద మంత్రిగా వెలుగొందుతున్న కోడెల శివప్రసాద్ తన ఇంట్లో రెండు నెలలకు

> **బియ్యం అమ్మకముందే హరిజన ఎమ్మెల్యేను బందీ చేశారు;**
> **అమ్ముతూ దొరికిపోయినా, మంత్రిగారిని భలే మంచివాడంటున్నారు!**

పైగా బియ్యం దాచిపెట్టి, అమ్మబోతూ దొరికిపోతే – పాపం ఆయన ట్లాంటి వాడు కాదు, ఆ బియ్యం నేనే అమ్మమన్నాను అని వెనకేసు కొస్తున్నాడు ముఖ్యమంత్రి.

నారాయణ మూర్తి రాజకీయాలకు కొత్త. హరిజనుడు; శివప్రసాద్ రాటుతేలిన రాజకీయ దురంధరుడు. బలవంతుడు. ఇద్దరు చేసింది ఒకటే తప్పు అయినా – తేడా పాటించడం "సాంఘిక న్యాయం"!

తుఫాన్ సహాయం కోసం దండిన బియ్యం అమ్మేసి సిఎం రిలీఫ్ ఫండ్ పేరుతో డిడి తీసి పంపమని తానే చెప్పినట్లు చంద్రబాబు సాక్ష్యం చెప్తున్నారు; కాని ఆయనా మాట ఎప్పుడు చెప్పారు? ఎవరికి చెప్పారు? జనాంతికంగా చేసిన ప్రకటనా లేక శివప్రసాద్‌కు విడిగా ఇచ్చిన సలహానా? ఆయనొక్కడికే చెప్పి వుంటే – ఇన్ని రోజులు ఎందుకా పని చేయలేదు? బుద్ధి వక్రత లేకుంటే పబ్లిక్‌గానే ఆ బియ్యాన్ని బజారుకు తరలించి వుండవచ్చు కదా? మంత్రి తండ్రి ఆ పని రహస్యంగా ఎందుకు చేయబోయాడు? "అంతా కలిస్తే లక్షన్నర విలువ కూడా లేని సరుకది; అంత పెద్దవాడు అంత చిన్న మొత్తానికి కక్కుర్తి పడతాడా" అని సమర్థిస్తున్నాడు ముఖ్యమంత్రి; కాని, పదవి పెద్దదైతే బుద్ధులు లేకివి కాకూడదని రూలేమైనా వుందా?

ఏదేమైనా ఈ సంఘటనతో తెలుగు దేశం పరువు పోయింది; ముఖ్య మంత్రి సంకటంలో పడిపోయాడు. శివప్రసాద్‌పై చర్య తీసుకొంటే, అతడి తప్పు నిర్ధారించి నట్లవుతుంది; అతడి వ్యక్తిగత రాజకీయ జీవితం అంతమై పోతుంది; ఆ నిందను రూపుమాపు కోవడం అసాధ్యం. చర్య తీసుకోకుండా

కొరవ 7 పేజీలో

# కొత్త మంత్రినీ మద్యమోహిని ఆవహించిందా?

మద్యం వూసెత్తితేనే మంత్రులుగా వుండే వారికి గొప్ప హుషారు వచ్చేసేట్లుంది. ఆ వూహలోనే ఏదో తెలియని మైకం క్రమ్మేట్లుంది.గూడూరు దొంగ సారా వీరులకు వత్తాసు పలికి మాజీ మంత్రి దుర్గాప్రసాద్ ముఖ్య మంత్రి దగ్గర ముఖం చెల్లకుండా, చిల్లి కాణీ అయిపోయాడు. కొత్త మంత్రి పరసా రత్నాన్ని ఇప్పుడా మద్యమోహిని ఆవహించి నట్లుంది. దుర్గాప్రసాద్ అయినా చాటుమాటుగా, నర్మగర్భంగా, చెప్పీ చెప్పనట్లు ఎక్సైజ్ పోలీసులను అదుపులో పెట్టుకొనే వారు; రత్నం కొత్త పిట్ట కదా – మంత్రిత్వపు మాధుర్యాన్ని అందరి ఎదుటా మద్యంలో ముంచి, తరించబోయి, బోర్లా పడాడు. ఆ కథా విధానం బెట్టిదనిన –

గూడూరు ఎక్సైజ్ పోలీసులు సైదాపురం మండలం ఈదలపల్లె గ్రామంలో ఉప్పల లింగయ్య, గిద్దలూరుకు చెందిన గురుప్రకాష్ శెట్టి అనే ఇద్దరు దొంగ సారా దొరలను అరెస్ట్ చేశారు. వీరివద్ద నుండి 20లీటర్ల సారాయి, 200 లీటర్ల బెల్లపు ఊట, సారా తయారీ సామగ్రి స్వాధీనం చేసుకొన్నారు. ఈ విషయాన్ని గిద్దలూరు సర్పంచ్ కె. వెంకట రమణారెడ్డి జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటున్న మంత్రి పరసా రత్నం, రాపూరు ఎమ్మెల్యే ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డిల దృష్టికి తీసుకెళ్లారు. అది విన్న వెంటనే మంత్రి తన అనుచరుడి చేత ఎక్సైజ్ స్టేషన్‌కు ఫోన్ చేయించి, పార్టీ కార్యకర్తలను విడుదల చేయమని హుకుం జారీ చేశారు. కాని ఆ దబాయింపును ఎక్సైజ్ పోలీసులు లెక్కచేయక పోవడమేకాదు; ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి నెల్లూరులో వున్న అసిస్టెంట్ కమీషనర్ సత్యనారాయణ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ఆయన హడావుడిగా బయలుదేరి గూడూరు వచ్చేసరికి - గిద్దలూరు సర్పంచ్ కె. వెంకట రమణారెడ్డి స్టేషన్‌లోకి దౌర్జన్యంగా వచ్చి తాను మంత్రి, ఎమ్మెల్యేలకు రైట్‌హ్యాండ్ వంటి వాడినని దబాయించి; సెల్‌లో వున్న వారిని బలవంతంగా బయటకు తీసుకొని వచ్చే ప్రయత్నం చేస్తుండినాడు. ఈ దశలో ఎసి స్టేషన్‌కు రావడంతో పోలీసులు సర్పంచ్‌ను కూడా ధైర్యంగా అదే సెల్‌లో త్రోసేశారు. సర్పంచ్ అరెస్ట్ విషయం తెలుసుకొన్న మంత్రి ఆగ్రహోదగ్రుడై, నాపేరు చెప్పినా వినకుండా నా అనుచరుడ్ని లోపలేస్తారా అని ధుమధుమలాడి; సైదాపురం

> **దొంగసారాతో దొరికిపోయిన తెలుగువీరులను సెల్‌లో నుంచి**
> **దౌర్జన్యంగా విడిపించడానికి పరసారత్నం చేసిన యత్నం ఎక్సైజ్**
> **అధికారి చూపిన అరుదైన నిగ్రహంతో నీరుగారిపోయింది!**

పోలీసు ఎస్‌ఐ షేక్ ఖాసింను పురమాయించి, తమవారిని విడిపించమని తాను స్వయంగా చెప్పినట్లు చెప్పి, లాకప్‌లో నుంచి బయటకు తీసుకరమ్మని రాయబారం పంపారు. డ్రస్‌లో మంత్రి తాబేదారుగా

కొరవ 7 పేజీలో

A LION IN THE CEMENT WORLD

సిమెంటు రంగంలో రారాజు

# ప్రియాసిమెంట్

ప్రియదర్శిని సిమెంట్ లిమిటెడ్ వారి ఉత్పాదన

## ఎవరో వస్తారని... ఏదో చేస్తారని... ఎదురు చూసి
## మోసపోయే రోజులకు కాలం చెల్లింది!

## ఎవరికి వారే నడుంకట్టి పనిచేస్తే అందరిమేలూ సాధ్యమేనని రుజువైంది!



యావత్ విశ్వంలో... ...సామ్యంలేని ఆదర్శం

ఎవరి వూహాల్లోనూ... ...మెదలని మహదాశయం


ప్రపంచమంతటిలో... ...సాటిలేని సామర్థ్యం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగు వెలుగు

### శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి

ప్రజాసేవా విశ్వరూప సందర్శనమే ఈ జన్మభూమి కార్యక్రమం!

## రాష్ట్రంలోనే భేష్ అన్పించుకొనే రీతిలో నెల్లూరు జిల్లాలో జన్మభూమి దిగ్విజయం చేసిన



సిఎంఇవై, క్రీడలు, యువజన సర్వీసులు, చిన్నతరహా పరిశ్రమలు, ఖాదీ పరిశ్రమల మంత్రి

# శ్రీ సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి గారు

అదే పట్టుదల, కార్యదీక్ష, పరిపాలనా దక్షత, అకుంఠిత ఆశయ నిబద్ధతలతో నెల్లూరు జిల్లాను మరింత వేగంగా అభివృద్ధి పథంలో నడిపించాలని, మంత్రిగా అందరి మన్ననలూ పొందాలని ఆకాంక్షిస్తున్నాము.

– సర్వేపల్లి నియోజకవర్గ తెలుగు దేశం అభిమానుల బృందం

# తిరుపతిలో స్టూడియో!

దాసరి తిరుపతిలో ఒక స్టూడియో నిర్మించనున్నారు; అందుకోసం 15 ఎకరాల భూమిని సేకరించి, ఉగాది రోజున శంకుస్థాపన చేయబోతున్నారు. ఈ స్టూడియోలో ఒక ఎ.సి. ఫ్లోర్‌తో బాటు నాలుగు ఫ్లోర్‌లు, ఒక రికార్డింగ్ థియేటర్, ఎడిటింగ్ రూములు, ఒక ప్రివ్యూ థియేటర్ ఉంటాయి. మద్రాసుకు తిరుపతి దగ్గరవటం వల్ల ఈ స్టూడియో బాగా బిజీ కావచ్చునని దాసరి అంచనా. హైదరాబాద్ స్టూడియోల కంటే నిర్మాతలు తిరుపతి స్టూడియోలో షూటింగ్‌లు పెట్టుకోవచ్చు దానికి అష్ట వతతాయి; దగ్గర కాబట్టి.

## దాసరి చిత్రాలు

దాసరి, తనపుత్రుడు

## దాసరి నిర్ణయం

అరుణ్‌కుమార్ హీరోగా నాలుగు కోట్ల వ్యయంతో ఒక అపురూపమైన ప్రేమ కథా చిత్రాన్ని రూపొందిస్తారట. అది కాక అక్కినేని నాగేశ్వరరావు షిర్డీ సాయిబాబాగా "శ్రీ సాయిబాబా మహాత్మ్యం" చిత్రాన్ని తీస్తారట. ఫిబ్రవరి 18న ఈ చిత్రం షూటింగ్ ప్రారంభ మవుతుంది. నాగార్జునతో ఒక చిత్రం త్వరలోనే తయారవు తుంది.

రాష్ట్ర వ్యాప్తంగా 2వేలా 5వందల సినిమా థియేటర్లు వున్నాయి. వాటిని నమ్ముకునే దాసరి సినిమాల మీద సినిమాలు ప్రకటిం చేస్తున్నారు. ప్రేక్షకులు తట్టుకోవాలి.

# మాజీమంత్రిణి సెన్సార్ ప్రతాపం

దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ ఇంత వరకు 24 చిత్రాలు రూపొందించారు. కాని, ఆయనెప్పుడూ సెన్సార్ చిక్కులెదుర్కో లేదు. అయితే "అత్తా నీ కొడుకు జాగ్రత్త" చిత్రాన్ని "ముంబాయిలోని రివైజింగ్ కమిటికి పంపారట సెన్సార్ ఆఫీసరు". భరద్వాజ నివ్వెర పోయాడు. తర్వాత తెలుసుకున్న విషయ మేమిటంటే, ఆ చిత్రంలో ఒక పాత్ర ఒక మాజీ మంత్రిణి కేరెక్టర్‌కు దగ్గరగా కనిపిస్తోందట; సదరు మహిళ ఆ చిత్రాన్ని సెన్సార్ చేసిన కమిటిలోనే వున్నారట. ఆ చిత్రాన్ని నిషేధించాలని ఆమె పట్టు బట్టిందట. "ఇదెక్కడి న్యాయం?" అంటున్నారు భరద్వాజ.

## "రుక్మిణీ కళ్యాణం"

రవిరాజా పినిశెట్టి దర్శకత్వం వహించే సాంఘిక చిత్రం పేరు "రుక్మిణీ కల్యాణం". తమిళ నటుడు విజయకుమార్ - నటి మంజులల రెండవ కుమార్తె ప్రీతి ఇందులోనాయిక. వినీత, నాగబాబు, సాయికృష్ణ ఇతర భూమికలు నిర్వహిస్తారు. 1997లో రవిరాజా పినిశెట్టి బాగా బిజీగా వుండేట్లున్నారు. చిరంజీవితో, వెంకటేశ్‌తో, జగపతి బాబుతో, కల్యాణ్‌తో తెలుగు చిత్రాలు; రజనీకాంత్‌తో ఒక తమిళ చిత్రం రూపొందించ బోతున్నాడు. "మనం దేవుళ్ళం కాదు. మనం తీసే చిత్రాలన్నీ విజయ వంతం అవ్వాలని లేదు కదా?" అన్నారు రవిరాజా పాత్రికేయుల సమావేశంలో.

## అశ్రుతర్పణం

ఐ.వి. రఘురామమూర్తి,

నాగమ్మ పాత్రలో నాల్గు దిక్కుల కీర్తి
ప్రసరింపజేసిన పాటవంబు
సంగు పాత్రకు కీర్తి సర్వ దిక్కుల యందు
వర్ధిల్ల చేసిన వైభవంబు
ఆలసత్యభామగా అఖిలాంధ్ర కీర్తినే
అందుకొనినయట్టి అభినయంబు
ఆచంద్రమతి పాత్ర అందరి మెప్పుతో
ఖ్యాతి నార్జించిన కౌశలంబు

సింహపురి సీమ నాటక సింహమతడు
అతడు రేబాల రమణన్న! అతడి నటన
మెపుడు మార్గ దర్శకమగు యెవరికైన;
కాలధర్మమొందెననుట కలత పెట్టె.

## ఇ.వి.వి. దర్శకత్వంలో చిత్రాలు

"1996 నాకు కొన్ని గుణపాఠాలు నేర్పింది. 1997లో హడావుడి లేకుండా నిదానంగా వెళదామను కుంటున్నాను," అన్నారు డైరెక్టర్ ఇ.వి.వి. సత్యనారాయణ. జనవరి 16నుంచి జె.డి. చక్రవర్తి హీరోగా, మార్చినెలలో నాగార్జున హీరో[illegible]ందు చిత్రాలు; అనంతరం చిరంజీవితో, వెంకటేశ్‌తో తయారయ్యే చిత్రాలకు ఇ.వి.వి. దర్శకుడు.

## 1996లో ఎక్కువ చిత్రాల్లో పాల్గొన్నవారు

హీరో ఆనంద్ 9, హీరోయిన్ ఇంద్రజ 8, హాస్యనటుడు బ్రహ్మానందం 36, వై. విజయ 12, డైరెక్టర్ ఎస్.వి. కృష్ణారెడ్డి 5, ఛాయాగ్రాహకుడు శరత్ 5, రచయితలు పరుచూరి బ్రదర్స్

# పాపం, రమ్యకృష్ణ – లక్కీఛాన్స్ చేజారింది!

"వజూద్" హిందీ చిత్రంలో నానాపటేకర్ సరసన బుక్ అయినందుకు రమ్యకృష్ణ తన దశ మారిందనుకుంది. ఎంతో సంబరపడి పోయింది. కాని, ఆ చిత్ర కథలో కొన్ని సన్నివేశాలు మార్చి, తనను తీసివేసి ఇంకో హీరోయిన్‌ను బుక్ చేయబోతున్నారన్న విషయం తెలిసినప్పటి నుంచి రమ్యకృష్ణ ముఖంలో కత్తివాటుకు నెత్తురు చుక్కలేదు; అంతగా డీలా పడి పోయిందామె పాపం!

## "మేధావి" చిత్రంలో శత్రుఘ్నసిన్హా

హిందీ నటుడు శత్రుఘ్న సిన్హా తొలిసారిగా నటించే తెలుగు చిత్రం "మేధావి", ఇందులో శివాజీరాజా, సుధాకర్, సుధా చంద్రన్, తనికెళ్ళ భరణి, బాబూమోహన్, గుండు హనుమంతరావు, నళినీకాంత్, మల్లికార్జునరావు, ముక్కురాజు, నవీన్, వరలక్ష్మి నటిస్తున్నారు. మాటలు: శివనాగు. సంగీతం: శశిప్రీతమ్. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: రుషి.

## బాలకృష్ణ "దేవుడు"

హీరో అభిమానులు జేకొట్టేలా తమ చిత్రాలకు పేర్లు పెట్టడానికి నిర్మాతలు పోటీలు పడుతున్నారు. ఆ బాపతు టైటిలే "దేవుడు"; ఆ పేరు పెట్టడానికి కారణం ఆ చిత్రంలో కథానాయకుని పేరు దేవుడు. పేరుకు తగ్గట్టు మంచితనం, మానవత్వం, అమాయకత్వం కలబోసిన పాత్ర. ఊళ్ళో ఏ అన్యాయం జరిగినా సహించడు. అందరి మంచి కోసం పోరాడే పాత్ర", అన్నారు డైరెక్టర్ రవిరాజా పినిశెట్టి.

## "సింధూరం"

బ్రహ్మాజీ, రవితేజా అనే ఇద్దరు

## మద్రాసు సినిమావార్తలు

కొత్త హీరోలతో పాటు భానుచందర్ నటించే "సిందూరం" చిత్రానికి దాసరి త్వరలో ప్రచురించ బోతున్న "బొబ్బిలి పులి" రాజకీయ వార పత్రిక సంపాదకుడు కె.ఎన్.వై. పతంజలి సంభాషణలు వ్రాస్తున్నారు. సంఘవి నాయిక. కథ, స్క్రీన్‌ప్లే, నిర్మాత, దర్శకుడు: కృష్ణవంశీ.

ఉచితం
విమల్ జంక్షన్ వారి సంక్రాంతి కానుక
సూటింగ్స్, షర్టింగ్స్, జెంట్స్ రెడిమేడ్స్ పై
వెయ్యి రూపాయలు కొనుగోలు చేయండి
వెండి నాణెము ఉచితంగా పొందండి
అన్ని జెంట్స్ రెడిమేడ్స్ పై
10% – 30%
గొప్ప తగ్గింపు
VIMAL CARD
ఈ డిస్కౌంట్ డిశంబరు 20 నుండి జనవరి 15 తేది వరకు
విమల్ జంక్షన్
కాపువీధి
నెల్లూరు - I.
ఫోన్: 25420






# ఈ 'జన్మభూమి' లో మీ విజయం ఆనందదాయకం – మీ 'జన్మభూమి' అర్పిస్తూంది అభినందన సుమం!

తెలుగుజాతి ఖ్యాతి దశదిశలా వ్యాపించేలా...
యావత్ ప్రపంచం నివ్వెరపోయి నిలబడి చూసేలా...
జనాభివృద్ధికి జనం చేతనే ప్రతిజ్ఞ చేయించిన




అఖండ మేధావి, అద్వితీయ రాజనీతిజ్ఞుడు

## శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి

ఆదర్శాలను, ఆశయాలను అక్షరాలా ఆచరించి
జన్మభూమి మహోద్యమాన్ని దిగ్విజయంగా నడిపించి
జనంలో అపూర్వ, అపురూప సామాజికచైతన్యం రగిలించి
నిద్రాణంగా వుండిన పల్లెప్రజలలో సేవానురక్తిని మేల్కొల్పి
పుట్టిన వూరు బాగు చేసుకోవలసిన బాధ్యత తమదేనని
ప్రతి ఒక్క పల్లెవాసీ గ్రహించేట్లు ప్రతిన బూనేటట్లు చేసిన

సిఎంఇవై, క్రీడలు, యువజన సర్వీసులు,
చిన్నతరహా పరిశ్రమలు, ఖాదీ పరిశ్రమల మంత్రి

## శ్రీ సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి గారు



*మంత్రి అయిన మూడు వారాలలోనే మంత్రివర్గ మంతటిలోనూ*
*సెబాష్ అన్పించుకోవడం ఎంతో ఆనందం కల్గిస్తూందిఅ*

జన్మభూమిలో నెల్లూరుకు స్టేట్‌ఫస్ట్ ర్యాంక్ తెచ్చిపెట్టిన
మా మిత్రుడు – తన జన్మభూమి అయిన నెల్లూరు పేరును
ముందు ముందు మరింత వికసింప జేస్తాడని మా విశ్వాసం.

**ఆయనకు మా అభినందనలు**

*కంచర్ల రవీంద్ర నాయుడు*
ఉపాధ్యక్షుడు,
నెల్లూరు జిల్లా మార్కెటింగ్ సొసైటీ, నెల్లూరు

## నెల్లూరు సంగతులు
4 పేజీ కొరవ

జరుగు తుందని చెప్పారాయన. కొరియాలో ఈ పథకం ప్రారంభమైనప్పుడు ఎన్నో అడ్డంకులు ఎదురయ్యాయని; అటువంటి అడ్డంకులు మన జిల్లాలో తక్కువని చెప్తూ ఈ కార్యక్రమంలో డి.కె.డబ్ల్యు కళాశాల విద్యార్థినుల 'సేవ'ను కలెక్టర్ కొనియాడారు.

### తొలుత జపాన్ అన్నారు - ఇప్పుడు కొరియా అంటున్నారు.

చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన కొత్తలో రాష్ట్రాన్ని జపాన్ చేస్తానన్నారు. అది మరచి కొరియా చేస్తానంటున్నారని జిల్లా బిజెపి అధ్యక్షుడు ఎన్. సురేష్‌రెడ్డి విమర్శించారు. 5 తేది ఆ పార్టీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ ప్రజల వద్దకు పాలనలో రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల పట్టాల కోసం ప్రజలిచ్చిన అర్జీలు బుట్ట దాఖలయ్యాయన్నారు. జిల్లాలో కొత్తగా నియమితులైన మంత్రులు జన్మభూమి పేరుతో వెళ్తుంటే వారిని చూడటానికి జనాలు వస్తున్నారే తప్ప మరొకటి కాదని చెప్పారు. జన్మభూమి కార్యక్రమంపై జనవరి 20తేది నుండి సర్వే జరిపి గ్రామ సమస్యలు పరిష్కరించని ప్రాంతాల్లో అధికారులను నిలదీస్తామన్నారు.గతంలో ప్రజల వద్దకు పాలనలో ఇచ్చిన అర్జీలు మున్సిపాల్టీ చెత్త కుప్పల్లో దొరికాయని సురేష్‌రెడ్డి విలేఖరులకు చూపించారు. సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు సి.హెచ్. రామకృష్ణారెడ్డి, బి.జె.వై.ఎం. జిల్లా అధ్యక్షుడు మిడతల రమేష్ పాల్గొన్నారు.

### వార్డు సభల్లో మాజీ మంత్రి!


ఈ నెల 25తేది నుంచి నెల్లూరు టౌన్‌లోని వార్డు వార్డు తిరిగి ప్రజల సమస్యలు పరిష్కరిస్తానని మాజీ మంత్రి టి. రమేష్‌రెడ్డి కార్యకర్తలకు భరోసా యిచ్చారు. 5తేది కో ఆపరేటివ్ బ్యాంకు మీటింగ్ హాలులో జరిగిన పట్టణ తెలుగు దేశం కమిటి సమావేశంలో మాట్లాడారాయన. పదవులు శాశ్వతమని ఏనాడూ భావించలేదు. అది పోయిందని కార్యకర్తలు అధైర్య పడవలసిన పనిలేదన్నారు. నిరంతరం అందరికీ అందుబాటులో ఉంటానని రమేష్‌రెడ్డి చెప్పారు. సమావేశంలో మునిసిపల్ వైస్ ఛైర్మన్ వి. దశరథరామయ్య, మునిసిపల్ కౌన్సిలర్ డి. సుబ్బారావు, ఎన్. బుజ్జయ్య, కె. లక్ష్మికుమారి, నవమణి తదితరులు పాల్గొన్నారు.

### చంద్రమౌళి నగర్‌లో జన్మభూమి జట్టు!

జన్మభూమి కార్యక్రమంలో నెల్లూరు టౌన్‌లోని డిగ్రీ కళాశాలల్లో ఒక్క డి.కె.డబ్ల్యూ కళాశాల విద్యార్థినులు మాత్రమే పాల్గొంటున్నారు. తాము ఆ కార్యక్రమంలో పాల్గొనలేమని వి.ఆర్, సర్వోదయ కాలేజీలు ప్రకటించేగా; కలెక్టర్‌తో వివాదం మూలంగా వేణుగోపాల స్వామి కాలేజి విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని బహిష్కరించారు. డి.కె. విద్యార్థినులు మాత్రం ప్రతిరోజూ టౌన్ బస్సుల్లో బయలుదేరి తమకు కేటాయించిన ప్రాంతంలో శ్రమదానం చేస్తున్నారు. కాలేజి లెక్చరర్ దేవప్రసాద్ నాయకత్వంలోని విద్యార్థినులు కె. పవిత్ర, కె. సునీత, సుజాతమ్మ, విజయలక్ష్మి, సి.హెచ్. నాగరత్నమ్మ, ఎన్. శిరీష, డి. సౌజన్య, సి.హెచ్. రమాదేవి చంద్రమౌళి నగర్, కేశవ నగర్ కాలనీల్లో జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారు. కేశవ నగర్ ప్రాథమిక పాఠశాల భవనానికి, ప్రహరీ గోడకు, ప్రక్కనే ఉన్న పార్కు గోడలకు సున్నం వేశారు. గర్భిణీ స్త్రీలకు, 5 సంవత్సరాల లోపు పిల్లలకు ఐరన్ గుళికలు, విటమిన్ 'ఎ' మాత్రలు పంచారు. ఈ కార్యక్రమంలో వి. రమణయ్య, గోవిందయ్య, శ్రీమతి బండి సుమిత్ర, గోపాలరెడ్డి కూడా పాల్గొన్నారు.

### ఎం.జి.ఆర్ 9వ వర్ధంతి

ఆంధ్రప్రదేశ్ తమిళ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారత రత్న, దివంగత తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.జి. రామచంద్రన్ 9వ వర్ధంతి సభ టౌన్‌హాలు రీడింగ్ రూంలో డిశంబర్ 29తేది జరిగింది. రిటైర్డ్ కలెక్టర్ టి. మునిరత్నం, కె.వి. రెడ్డి, ఛార్టెడ్ అకౌంటెంట్ అల్లాడి వాసుదేవన్, అడ్వకేట్ ఎం. కృష్ణప్రసాద్, కౌన్సిలర్ పి. విజయకుమార్ ముఖ్య అతిధులుగా విచ్చేసి ఎం.జి.ఆర్ గుణగణాలు ప్రస్తుతించారు. అనంతరం తమిళ సంఘం కార్యదర్శి పి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యాన అన్నదాన కార్యక్రమం జరిగింది.



కలెక్టరేట్‌కు ఎర్రరంగు పూస్తున్న కలెక్టర్ డాక్టర్ డి. సాంబశివరావు.

### పదవీ విరమణ

నెల్లూరు ఇంటలిజెన్స్ పోలీస్ డి.ఎస్.పి. కె. సత్యకీర్తి ఇటీవల పదవీ విరమణ చేశారు. సత్యకీర్తి గతంలో జిల్లాలోని పలు స్టేషన్లలో ఎస్ఐ, సిఐ, డిఎస్పీగా పని చేశారు. కుర్రాడిలా ఉత్సాహంగా పని చేసేవారు. ఈయన స్థానంలో కొత్త డిఎస్పీగా ఇంకా ఎవర్నీ నియమించలేదు.

### సంగీత, నృత్యేంద్రజాలం


తుఫాను బాధితులకు తమ వంతు సహాయ, సహకారాలు అందించాలని నెల్లూరులోని కళాకారులు సంకల్పించారు. దీని కోసం 19తేది కస్తూరిబా కళాక్షేత్రంలో ఒక అరుదైన కార్యక్రమాన్ని రూపొందించారు. నెల్లూరుకు చెందిన 32మంది గాయనీ, గాయకులతో తొలుత పాట కచ్చేరి జరుగు తుంది. తర్వాత సింహపురి సుధాకర్ ప్రత్యేక వేషధారణ, సమ్మోహన సామ్రాట్ రాంజీ నృత్యేంద్ర జాల ప్రదర్శన జరుగుతాయి. నెల్లూరు ప్రజలు విరివిగా ఈ కార్యక్రమానికి విచ్చేసి తుఫాను బాధితుల సహాయార్థం సహకరించాలని నిర్వాహకుడు రాంజీ కోరుతున్నారు.


# శ్రద్ధాంజలి

అలుపెరుగని కార్యనిర్వాహకుడు, మా సహ అధ్యాపకుడు,
నిన్నటివరకు మాతో కలసిమెలసి తిరిగిన

## శ్రీ కె. బుజ్జయ్యనాయుడుగారు

నేడు లేరంటే నమ్మలేకున్నాము. ఆయన మరణం పట్ల మేము ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాము. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలిగించాలని భగవంతుని ప్రార్థిస్తూ....



కె. బుజ్జయ్యనాయుడు
కామర్స్ లెక్చరర్, వి.ఆర్. కాలేజి, నెల్లూరు
మరణం: 4.1.1997

### వి.ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ మరియు కామర్స్ డిపార్ట్‌మెంట్ అధ్యాపకులు

| | |
|---|---|
| డా. D. గోపాలకృష్ణమూర్తి, ప్రిన్సిపాల్ | J.V.S.R.S.ప్రసాద్ |
| A. వెంకటముని | R. సుబ్బరామిరెడ్డి |
| N. వెంకారెడ్డి | K. ప్రభాకర్ రెడ్డి |
| G. మోహన్‌రావు | P. శ్రీనివాసులు రెడ్డి |
| P. రవీంద్రబాబు | R. చెన్నకేశవులురెడ్డి |
| P. సుధాకర్ రెడ్డి | P.సుధాకర్ |
| P. రామచంద్రారెడ్డి | K. నరేంద్రనాథ్ రెడ్డి |